

నమస్తేతెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో కాకతీయ హరిత హోటల్‌లో నిర్వహించిన ప్రాపర్టీషోలో మాట్లాడుతున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్

ప్రాపర్టీ షో గ్రాండ్ సక్సెస్

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహణ

- **పాల్గొన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు, బ్యాంకర్లు**
- **తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజలు.. అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు**

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 3: నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే సంయుక్తంగా హనుమకొండ కాకతీయ హరిత హోటల్‌లో నిర్వహించిన ప్రాపర్టీ షో గ్రాండ్ సక్సెస్ అయింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు, ప్రముఖ బ్యాంకుల ద్వారా స్టాళ్లు ఏర్పాటు చేయగా శుక్ర, శనివారాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్టాళ్లను పెద్ద సంఖ్యలో సందర్శించి వివిధ ప్రాంతాల్లోని వెంచర్లు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, బ్యాంకుల ద్వారా అందే రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. సొంతిల్లు, అపార్ట్‌మెంట్లు, ప్లాట్లు కొనాలకునేందుకు ఈ షో చక్కని వేదికగా నిలిచిందని వారు తెలిపారు. ప్రాపర్టీ తీసుకునే సమయంలో ఉండే అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ఉపయోగపడిందని పేర్కొన్నారు. ప్రాపర్టీ షో నిర్వహించిన నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేకు కృతజ్ఞతలు తెలిపారు. లక్కీడ్రా ద్వారా కస్టమర్లకు గిఫ్ట్స్ అందజేశారు. టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, రామునాయక్, జిల్లా నాయకులు రాజేశ్‌ఖన్నా, మల్లేశం, మెహబూబ్, కుమార్, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాంకిషన్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వీరగంటి రవీందర్ సందర్శించి స్టాళ్లను పరిశీలించారు. నమస్తే తెలంగాణ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ పందిళ్ల అశోక్‌కుమార్, బ్యూరో ఇన్‌చార్జి పిన్నింటి గోపాల్, అడ్వర్టయిజ్‌మెంట్ డిప్యూటీ మేనేజర్ అప్పని సూరి పాల్గొన్నారు.

స్టాల్‌ను పరిశీస్తున్న డీసీసీబీ చైర్మన్, మార్నేని రవీందర్‌రావు

స్టాల్ వద్ద బ్రోచర్‌ను పరిశీలిస్తున్న డీసీపీ ఎంఏ బారి


ప్రాపర్టీషోలో స్టాల్ వద్ద వివరాలు తెలుసుకుంటున్నా సందర్శకుడు

సామాన్యులకు చేరువవుతున్నాం..

ఆకర్షణీయమైన కట్టడాలను అతి తక్కువ ధరలకు సామాన్యులకు అందిస్తున్నాం. హనుమకొండ వడ్డేపల్లి టీచర్స్‌కాలనీ ఫేజ్-2లో సరిత కన్‌స్ట్రక్షన్స్ ద్వారా శ్రీనిలయం అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ ఉన్నాయి. ప్రజలకు అందుబాటులో ధరల్లో లభిస్తున్నాయి. పెద్దసంఖ్యలో మా స్టాల్‌ను సందర్శించి అపార్ట్‌మెంట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.

– మెతుకు రాజ్‌కుమార్, ఎండీ, సరిత కన్‌స్ట్రక్షన్స్

స్టాల్‌ను పరిశీలిస్తున్న సందర్శకుడు

ఆర్థికంగా నిలబడే అవకాశం కల్పించాయి

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆర్థికంగా నిలబడేందుకు అందరికీ మంచి అవకాశాన్ని కల్పించాయి. ఎవరైనా ప్రజలను మోసం, దగా చేయకుండా కుడా అప్రూవ్‌డ్ లే అవుట్లు చేయాలి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమ్మకాన్ని కలిగించాలి. డీసీసీబీ తరపున స్టాళ్లను ఏర్పాటు చేశాం. సహకార బ్యాంకు ద్వారా రైతులకు వ్యవసాయ భూములకు, ఇల్లు కట్టుకోవడానికి రుణాలు అందిస్తున్నాం. రియల్ ఎస్టేట్, వెంచర్స్, ఇండిపెండెంట్ హౌస్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, ఓపెన్ ప్లాట్స్‌కు డీసీసీబీ ద్వారా రుణాలు లభిస్తున్నాయి.

– మార్నేని రవీందర్‌రావు, డీసీసీబీ చైర్మన్

ప్రజల ముందుకు తీసుకువచ్చింది

ప్రజలకు నమ్మకమైన ప్లాట్లు నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ప్రాపర్టీ షో ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చింది. ఇలాంటి కార్యక్రమాలు వరంగల్‌లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ప్రజలు భారీగా ప్రాపర్టీ షోకు తరలివచ్చి ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచి కార్యక్రమాన్ని ప్రజలు ప్రోత్సహిస్తున్నారు.

– ఆకుల రాజేందర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు

బ్యాంకులు ఒకే వేదికపైకి..

బాంక్ ఆఫ్ బరోడా కస్టమర్లకు గృహ రుణాలను 8.40శాతం వడ్డీతో ఇస్తున్నాం. ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు రియల్ ఎస్టేట్ కంపెనీ వారితోపాటు ప్రముఖ సెంట్రల్ బ్యాంకులు ఒకే వేదికపైకి తీసుకురావడం వల్ల ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం కలిగింది.

– డి.కిరణ్‌కుమార్, బ్యాంక్ ఆఫ్ బరోడా, వరంగల్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్

సామాన్యులకు సదవకాశం

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో సామాన్యులకు ఒక వేదికగా నిలిచింది. సొంతింటి కలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్యాంకర్ల నుంచి లోన్లు ఇప్పించడం బాగుంది. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని నిర్వహించింది.

– ఎంఏ బారి, సెంట్రల్‌జోన్ డీసీపీ

అన్ని సౌకర్యాలతో ఫ్లాట్స్

కాజీపేట దర్గారోడ్ నిట్ సమీపంలో పాంచజన్య డెవలపర్స్ ద్వారా అనురాగ్-99 అపార్ట్‌మెంట్ ఐదు ఫ్లోర్లతో అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. గేటెడ్ కమ్యూనిటీ, స్విమ్మింగ్‌పూల్, లగ్జరీరూమ్స్, బాంక్వెట్‌హాల్, సోలార్, 2బీహెచ్‌కే 1100-1535 ఫీట్ల ఏరియాలో అందరికీ అందుబాటులో లభిస్తున్నాయి. వరంగల్‌లో భూములకు ఇప్పుడు మంచి డిమాండ్ ఉంది. సామాన్యులకు అందుబాటులో అందిస్తున్నాం.

– ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి, క్రెడాయి బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

ప్రాపర్టీ షో చాలా బాగుంది

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో నిర్వహించడం చాలా బాగుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన పలు కంపెనీల స్టాళ్లలో వివరాలు తెలుసుకోవడానికి, పెట్టుబడులు పెట్టడానికి చాలా మంచి అవకాశం కల్పించారు. వరంగల్ అభివృద్ధి చెందుతున్న నగరం కావడంతో ఇక్కడ సైతం ప్రాపర్టీ షోకు మంచి స్పందన వచ్చింది.

– గుడివెనక దేవేందర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి

ఫ్లాట్ తీసుకునేందుకు వచ్చాం.

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ప్రాపర్టీ షో ద్వారా అన్ని నిర్మాణ, రియల్ ఎస్టేట్ సంస్థలు, బ్యాంకులను ఒకేచోటకు తీసుకురావడం బాగుంది. అభివృద్ధి చెందుతున్న నగరంలో ఇండ్లు కొనుక్కునే ప్రతి ఒక్కరికీ ఇది మంచి అవకాశం. అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ తీసుకుందామని వచ్చాం.

– సీతామహాలక్ష్మి, బాలసముద్రం

ప్రాపర్టీషోలో స్టాల్‌ను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ రవీందర్

ప్రజలకు నమ్మకం కలిగించారు..

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ప్రాపర్టీ షో ప్రజలకు ఉపయోగపడేలా ఏర్పాటు చేశారు. ప్రజలకు నమ్మకం కలిగించేలా అన్నీ ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రజలు మోసాలకు గురికాకుండా నమ్మకంగా ఉండేలా అన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల కోసం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు.

– బయ్య శ్రీధర్, సందర్శకుడు

కస్టమర్‌కు వివరిస్తున్న స్టాల్ నిర్వాహకులు

సొంతింటి కల నెరవేరుతుంది..

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో ద్వారా సొంతింటి కల నెరవేరుతుంది. వరంగల్‌లో భూములకు ఇప్పుడు మంచి ధరలు ఉన్నాయి. ఇల్లు కొనేవారికి తగిన జాగ్రత్తలు చూసుకుంటున్నారు. ఇల్లు తీసుకునేందుకు బ్యాంకు అధికారుల సహకారంతో లోన్లు ఇప్పించేందుకు మంచి వేదికను ఏర్పాటు చేశారు.

– శ్రీనివాస్, సామాజికవేత్త

ప్రాపర్టీ షో బాగుంది

ప్రాపర్టీ షో చేపట్టడం చాలా బాగుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు పట్టణాలపై మక్కువ ఎక్కువ కావడం వల్ల ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ తరుణంలో మోసపోకుండా ఇలాంటి కార్యక్రమం ద్వారా అవగాహన పెరుగుతుంది.

– వీరగంటి రవీందర్, మాజీ కార్పొరేటర్

'ప్రత్యేక' పాలనలో పల్లెల అభివృద్ధి

7 నుంచి 15 వరకు పారిశుధ్య కార్యక్రమాలు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క

ములుగు, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ) : ప్రత్యేక అధికారుల పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7 నుంచి 15 వరకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం 'ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీల పాలన' అనే అంశంపై ములుగు కలెక్టరేట్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రత్యేకాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామాల దిశగా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఉపాధి హామీ కింద మంజూరయ్యే పనులను గ్రౌండింగ్ చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందన్నారు. ప్రత్యేక అధికారులకు గ్రామాలపై సంపూర్ణ భాధ్యత, హక్కులుంటాయని, పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించచారు. పారిశుధ్య కార్యక్రమాల్లో మహిళలు, యువతను భాగస్వామ్యం చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

చివరి రోజున గ్రామ సభలు నిర్వహించి పారిశుధ్య కార్మికులను సన్మానించాలని సూచించారు. మేడారం మహా జాతరలో ప్లాస్టిక్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టామని, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే మినీ జాతరల్లో సైతం వినియోగించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా మాట్లాడుతూ ప్రత్యేక అధికారులకు కలెక్టర్లు పంచాయతీ రాజ్ చట్టంపై ఒక రోజు శిక్షణ నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పంచాయతీరాజ్ డైరెక్టర్ హన్మంతరావు, అదనపు కలెక్టర్ శ్రీజ, డీపీవో వెంకయ్య, డీఆర్‌డీవో నాగపద్మజ, జడ్పీ సీఈవో ప్రసూనారాణి, అధికారులు పాల్గొన్నారు.

నగర సమగ్రాభివృద్ధే లక్ష్యం

పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

నగర ముంపు నివారణకు పటిష్ట చర్యలు

సమీక్షలో మంత్రి కొండా సురేఖ

వరంగల్, ఫిబ్రవరి 3 : మహా నగర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యమని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి మంత్రి గ్రేటర్, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా నగర సమగ్ర అభివృద్ధి, ముంపు నివారణకు పలు పథకాల కింద చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల అభివృద్ధికి రూ.10కోట్ల చొప్పున నిధులను కేటాయించిందని, ఎమ్మెల్యేలు సమన్వయంతో అవసరమైన పనులు చేపట్టేందుకు వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. బల్దియా ద్వారా సాధారణ నిధులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, స్మార్ట్ సిటీ, 15వ ఫైనాన్స్ తదితర పథకాల కింద నియోజకవర్గాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి సమగ్రంగా సమీక్షించారు. స్మార్ట్ సిటీ కింద చేపట్టిన భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. గ్రేటర్ పరిధిలో నిర్మించే నాలుగు స్టేడియాలు, రంగసముద్రం బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ పనుల్లో వేగం పెంచాలని, భూసేకరణ త్వరగా చేపట్టి పనులను పూర్తి చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. రూ.75కోట్ల వ్యయంతో చేస్తున్న వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు టెండర్ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. భద్రకాళి ఆలయం చుట్టూ మాడ వీధుల నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని ఆదేశించారు. కాళోజీ కళాక్షేత్రం పనులు చివరి దశకు చేరుకున్నందున త్వరగా పూర్తి చేయాలన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

వేసవిలో గ్రేటర్‌లో నీటిఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముంపు నివారణ పనుల కోసం మంజూరైన రూ.250కోట్లతో రిటైనింగ్ వాల్, నాలాల విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. నగరంలోని 36కిలోమీటర్ల మేర ఉన్న నాలాలపై బల్దియా, ఇరిగేషన్ అధికారులు డీజీపీఎస్ సర్వే చేయించాలని ఆదేశించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్షాకాలంలో నగరం ముంపునకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విలీన గ్రామాల్లో పారిశుధ్య సిబ్బందిని పెంచాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందడం లేదన్నారు. పశ్చిమ శాసనసభ్యులు నాయిని మాట్లాడుతూ వరద నివారణ చర్యల్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖడే, రాధికగుప్తాలతోపాటు బల్దియా ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్, సిటీప్లానర్ వెంకన్న, హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రమేశ్, వాసుచంద్ర, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

బెంగళూరుకు నాలుగు ఏసీ బస్సులు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా: హనుమకొండ నుంచి బెంగళూరుకు నడిచే నాలుగు ఏసీ స్లీపర్ (లహరి) బస్సులను శనివారం హనుమకొండ బస్‌స్టేషన్ ఆవరణలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలతతో కలిసి ప్రారంభించారు. ఆర్టీసీలో 70మందికి కారుణ్య నియామక పత్రాలు అందించారు. సీపీ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం మాధవరావు, భానుకిరణ్ పాల్గొన్నారు.